ADFACTORS PR
Knowledge-driven communications


| Published Date: | 2 Aug 2018 | Publication: | Nava Telangana (Telugu) |
|---|---|---|---|
| Edition: | Hyderabad | Page No: | 18 |
| MAV/CCM: | 5280/2.64 | Circulation: | 71280 |


# ఆసక్తిని రేకెత్తిస్తున్న క్విజ్ పోటీలు

నవతెలంగాణ - కల్చరల్ రిపోర్టర్

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యంలో భారతీయ విద్యాభవన్‌లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక, చారిత్రక అంశాలపై క్విజ్ పోటీలను నిర్వహించారు. మోడరేటర్ అత్యంత క్లిష్టమైన సమస్యలను ప్రశ్నల రూపంలో సంధించగా పాఠశాలలకు చెందిన విద్యార్థులు అంతే చురుకుగా జవాబులు చెప్పారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు గుంటూరు, కర్నూల్, కోదాడ, తదితర ప్రాంతాల నుంచి టీములు హాజరయ్యారు. 8-12వ తరగతి వరకు గల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు, ప్రతి పాఠశాల ఇద్దరు విద్యార్థులతో కూడిన పంపొచ్చని, ఎలాంటి ప్రవేశ ఫీజు లేదని నిర్వాహకులు తెలిపారు. రీజినల్ పాస్‌పోర్టు ఆఫీసర్ (తెలంగాణ) విష్ణువర్ధన్‌రెడ్డి అతిథిగా పాల్గొని సాంకేతిక వాతావరణం, వ్యాపారం ప్రజల ఆచార వ్యవహారాలు, మారుతున్న టెక్నాలజీ, విద్యా వినోదం, ఐటీ పర్సనాలిటీ, రోబోటెక్స్, వంటి శాస్త్రీయ అంశాలపై పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

1/1 Back To Index